రంజాన్ వేడుకల నిర్వహణకు సహకరించాలి

కలెక్టర్‌కు వినతి పత్రం అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, ముస్లింలు

మందమర్రి, మార్చి 7 : బీఆర్ఎస్ సర్కారు నిర్వహించినట్లుగానే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించుకునేందుకు ముస్లింలకు సహకరించాలని బీఆర్ఎస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా కార్యదర్శి ఎండీ అబ్బాస్ కోరారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని ఐటీవోసీ కార్యాలయంలో శుక్రవారం పలువురు ముస్లింలతో కలసి కలెక్టర్ కుమార్ దీపక్‌కు వినతి పత్రం అందించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం యేటా రంజాన్ సందర్భంగా మజీదులకు రంగులు వేయడంతో పాటు, అలంకరణకు నిధులు మంజూరు చేసిందన్నారు. పేద ముస్లిం కుటుంబాలకు తోఫా పేరిట నూతన వస్త్రాలు పంపిణీ చేసిందని గుర్తుచేశారు. ఉపవాస దీక్షల సందర్భంగా ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. అలాగే ఇమామ్‌లు, మైజన్‌లకు వేతనాలు చెల్లించింది, మూడు నెలలుగా అందడం లేదని వారు తెలిపారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారానికి కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎండీ మజార్, ఫిరోజ్, నసీరుద్దీన్, ఎండీ కలీం తదితరులు పాల్గొన్నారు.

10న అప్రెంటిస్‌షిప్ మేళా

మంచిర్యాలటౌన్, మార్చి 7 : ఐటీఐ పూర్తిచేసిన అభ్యర్థులకు ఈ నెల 10న ఉదయం 10 గంటలకు మంచిర్యాలలోని ప్రభుత్వ ఐటీఐలో ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిస్‌షిప్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వై రమేశ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ కంపెనీల్లో ట్రేడ్‌ల వారీగా.. కాగజ్‌నగర్ సిర్పూర్ పేపర్ మిల్‌లో ఎలక్ట్రిషియన్ 10, ఫిట్టర్ 10, వెల్డర్ 3, టర్నర్ 2, హైదరాబాద్‌లోని షెల్డర్ ఎలక్ట్రిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో ఎలక్ట్రిషియన్ 30, ఫిట్టర్ 30, ఎలక్ట్రానిక్స్ మెకానిక్ 30, కోపా 5 ఖాళీలు ఉన్నాయని వివరించారు. కరీంనగర్‌లోని ఆదర్శ ఆటోమొబైల్స్‌లో మెకానిక్ డీజిల్ 10, మెకానిక్ మోటార్ వెహికిల్ 5, ఎలక్ట్రిషియన్ 5, ఫిట్టర్ 10, హైదరాబాద్‌లోని కేఈఎం ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో ఎలక్ట్రిషియన్ 30, ఫిట్టర్ 30, ఎలక్ట్రానిక్స్ మెకానిక్ 30, మంచిర్యాలలోని శ్రీ బాలాజీ సర్వీసెస్ వీ గార్డ్‌లో ఎలక్ట్రిషియన్ 2 ఖాళీలు ఉన్నాయని తెలిపారు. కంపెనీలు ఎంపిక చేసుకున్న అభ్యర్థులకు స్టైఫండ్ ఇస్తారని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఉన్నత లక్ష్యాలతో చదువాలి

బహుమతులు అందిస్తున్న జీఎం విజయభాస్కర్‌రెడ్డి

రెబ్బెన, మార్చి 7 : విద్యార్థులు విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకొని, ఉన్నత శిఖరాలు చేరుకోవాలనిబెల్లంపల్లి ఏరియా జీఎం విజయభాస్కర్‌రెడ్డి సూచించారు. బెల్లంపల్లి ఏరియా గోలేటిటౌన్‌షిప్‌లోని సింగరేణి హైస్కూల్ 42వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జీఎం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యార్థులకు బహుమతులు అందించారు. అనంతరం విద్యార్థుల నృత్యాలు అకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఏరియా సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు పద్మ విజయభాస్కర్‌రెడ్డి, ఏఐటీయూసీ గోలేటి బ్రాంచ్ కార్యదర్శి ఎస్ తిరుపతి, ఏరియా పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, సీనియర్ పీవో శ్రీనివాస్, హెచ్ఎం రవి తేజ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

పునరావాసకాలనీ పరిసరాలను పరిశీలిస్తున్న ఓసీపీ పీవో శ్రీనివాస్

సీసీసీ నస్పూర్, మార్చి 7 : సీసీసీ నస్పూర్‌లోని ఓసీపీ భూ నిర్వాసిత సింగాపూర్ పునరావాసకాలనీలో సమస్యలు పరిష్కరించేందుకు కృషిచేస్తామని శ్రీరాంపూర్ ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీనివాస్ హామీ ఇచ్చారు. శుక్రవారం పునరావాసకాలనీలో పర్యటించారు. దేవాలయాలను సందర్శించారు. పలు సమస్యలను కాలనీవాసులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను జీఎం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పునరావాసకాలనీ ప్రజలు పాల్గొన్నారు.

'నారీ రత్న' పురస్కారానికి ఎంపిక

బండ శాంకరి

కాసిపేట, మార్చి 7 : జాతీయ ప్రతిభా పురస్కారం ఉమెన్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ అవార్డు-2025 నారీ రత్న అవార్డుకు కాసిపేట మండలం ముత్యంపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు బండ శాంకరి ఎంపికయ్యారు. శ్రీశ్రీ కళావేదిక, తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పలు రంగాల్లో సేవలందించిన వారిని గుర్తించి అవార్డులను ప్రకటించారు. ఈ మేరకు ఉపాధ్యాయురాలు బండ శాంకరిని నారీ రత్న, జాతీయ ప్రతిభా పురస్కారానికి ఎంపిక చేశారు. ఈ మేరకు విజయవాడలోని ఆశిష్ స్టూడియోలో 9న పురస్కారం అందుకోనున్నారు.

నీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టాలి

జైపూర్, మార్చి 7 : వేసవి దృష్ట్యా రైతులు, ప్రజలకు సాగు, తాగునీటి సమస్య లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని మంచిర్యాల కలెక్టర్ కుమార్‌దీపక్ అన్నారు. జైపూర్ మండలకేంద్రంలోని సింగరేణి విద్యుత్‌కేంద్రంలో గల సమావేశమందిరంలో శుక్రవారం ఎమ్మెల్యే వివేక్‌తో కలిసి జిల్లా అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఇంజినీరింగ్ విభాగం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మిషన్ భగీరథ, అమృత్ 2.0 పథకాల ద్వారా ఇంటింటికీ శుద్ధజలం అందించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు. అందుకు అనుగుణంగా నీటి ట్యాంకులు, పైప్ లైన్ల లీకేజీల మరమ్మతులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలన్నారు. ఇంటి పన్నుల వసూలు ప్రక్రియను వంద శాతం పూర్తి చేసేలా చూడాలని ఆదేశించారు. ముఖ్యప్రణాళిక అధికారి జీ సత్యం, డీఆర్డీవో కిషన్, జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి బ్రహ్మ రావులతో పాటు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సెంట్రల్ లైటింగ్ సిస్టం ప్రారంభం

జైపూర్, మార్చి 7 : మండలంలోని ఇందారం వద్ద రాజీవ్‌రహదారిపై ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ సిస్టంను శుక్రవారం చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ ప్రారంభించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రాజీవ్‌రహదారిపై హెచ్‌కేఆర్ రోడ్‌వేస్ రూ.4 కోట్లతో సెంట్రల్ లైటింగ్, సర్వీస్ రోడ్డు నిర్మించారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే ప్రారంభించారు. ఏసీపీ వెంకటేశ్వర్లు, శ్రీరాంపూర్ సీఐ వేణుచందర్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఫయాజ్, నాయకులు గడ్డం ప్రసాద్, సుంకరి శ్రీనివాస్, అరికె సంతోష్, తొగరి శ్రీనివాస్, రోడ్‌వేస్ మేనేజర్ రామకృష్ణ, జైపూర్ ఎస్ఐ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

వేసవి రక్షణ చర్యలు పాటించాలి

- కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే
- జిల్లా టాస్క్‌ఫోర్స్ సమన్వయ కమిటీ సమావేశం

మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, మార్చి 7 : వేసవిలో ఎండ తీవ్రత నుంచి రక్షించుకునేందుకు చర్యలు తీసుకోవాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. కలెక్టరేట్‌లో శుక్రవారం అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్, ఆసిఫాబాద్ ఆర్డీవో లోకేశ్వర్ రావుతో కలి సి జిల్లా టాస్క్‌ఫోర్స్ సమన్వయ కమిటీ స మావేశంలో ఎండ తీవ్రత నుంచి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. మున్సిపాలిటీలు, మండల కేంద్రాలు, గ్రామాలు రద్దీ ఎక్కువగా ఉండేప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. అటవీ ప్రాంతాల్లో వన్యప్రాణుల కోసం నీటి తొట్టెలు ఏర్పాటు చేయాలని అటవీశాఖ అధికారులకు సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి, డీఆర్డీవో దత్తారావు, జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్, రవాణా శాఖ అధికారి రాంచందర్, విద్య, విద్యుత్ శాఖ, ఆర్టీసీ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు భుజంగరావు, అంజయ్య సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు యూనిక్ డిజబిలిటీ ఐడీలు

దివ్యాంగులకు ప్రస్తుతం ఇస్తున్న సదరం సర్టిఫికెట్ స్థానంలో కేంద్ర ప్రభుత్వం యూనిక్ డిజబిలిటీ ఐడీ (యూడీఐడీ) అందుబాటులోకి తీసుకువచ్చిందని కలెక్టర్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో సౌకర్యాల కల్పన, చేపట్టవలసిన చర్యలపై సూపరింటెండెంట్, డీఆర్డీవో, ఇంజినీరింగ్ విభాగం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇప్పటి వరకు 7 కేటగిరీల్లో సదరం సర్టిఫికెట్లు అందిస్తుండగా, ఇక నుంచి 21 కేటగిరీలకు సంబంధించి యూనిక్ డిజే బులిటీ ఐడీ కార్డులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సేవల వినియోగానికి మార్చి 1 నుంచి అమలుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. డీఆర్డీవో దత్తారావు, దవాఖాన పర్యవేక్షకులు, ఇంజినీరింగ్ విభాగం, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తాత్కాలిక పోస్టుల భర్తీకి చర్యలు..

జిల్లాలోని ప్రభుత్వ వైద్య కళాశాల/ప్రభుత్వ దవాకానలో ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను ఒప్పంద ప్రాతిపదికన ఈ నెల 31వ తేదీ వరకు తాత్కాలికంగా భర్తీ చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. అనాటమీ, ఫిజియాలజీ, బయో కెమిస్ట్రీ, ఫార్మకాలజీ, పాథాలజీ, మైక్రోబయాలజీ, ఫోరెన్సిక్ మెడిసిన్, కమ్యూనిటీ మెడిసిన్, జనరల్ మెడిసిన్, పీడియాట్రిక్స్, డెర్మటాలజీ, వెనరాలజీ, జనరల్ సర్జరీ, ఆప్తమాలజీ, ఆర్థోపెడిక్స్, గైనకాలజీ, రేడియాలజీ, అనస్తేషియన్, రెస్పిరేటరీ మెడిసిన్, ఎమర్జెన్సీ మెడిసిన్ ఇతర విభాగాల్లో పోస్టులు భర్తీ చేయనున్నట్లు వివరించారు.

సమయపాలన పాటించాలి

దండేపల్లి : బాలింత ఆరోగ్య వివరాలు తెలుసుకుంటున్న డీఎంహెచ్‌వో హరిశ్‌రాజ్

దండేపల్లి, మార్చి 7 : ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని మంచిర్యాల డీఎంహెచ్‌వో హరీశ్ రాజ్ సూచించారు. దండేపల్లి పీహెచ్‌సీని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. దవాఖాన అభివృద్ధి కమిటీ సమావేశం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామపంచాయతీ, విద్యాశాఖ, ఐసీడీఎస్ అధికారుల సమన్వయంతో వైద్యాధికారులు వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలన్నారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు వంశీకృష్ణ, సతీశ్, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, సిబ్బంది ఉన్నారు.

జెనరిక్ ఔషధ కేంద్రం ప్రారంభం..

జన్నారం, మార్చి 7 : జన్నారం మండల కేంద్రంలో భారతీయ జెనరిక్ ఔషధ కేంద్రాన్ని డీఎంహెచ్‌వో ప్రారంభించారు. బ్రాండెడ్ ఔషధాలకు సమానంగా జెనరిక్ ఔషధాలు పని చేస్తాయన్నారు. తక్కువ ధరలో ప్రజలకు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ప్రభుత్వ సంస్థల సహకారంతో ఈ కేంద్రాలు నడుస్తున్నాయని, కనీస ఖర్చుతో మెరుగైన వైద్యం అందించేందుకు ఉపయోగపడుతాయని తెలిపారు. జిల్లాలోని ప్రజలు ఈ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిత, ఉప వైద్యాధికారి ప్రశాంతి, డీపీవో పద్మ, డాక్టర్ ఉమాశ్రీ శంకర్, జిల్లా ఫార్మాసిస్ట్ చందన, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్కా వెంకటేశ్వర్‌తో పాటు, ఆరోగ్య కార్య కర్తలు, ఆశ కార్యకర్తలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, మార్చి 7 : పీఎం జన ఔషధీ పథకంలో భాగంగా కుమ్రం భీం ఆసిఫాబాద్ జిలా ప్రజలకు జెనరిక్ మందులు అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు డీఎంహెచ్‌వో సీతారాం తెలిపారు. జిల్లాలో ఏర్పాటుచేసిన జెనరిక్ ఔషధ కేంద్రాన్ని సందర్శించి, మందులు కొనుగోలు చేశారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

రైతులకు తప్పకుండా బిల్లులు ఇవ్వాలి

ఫర్టిలైజర్ దుకాణంలో తనిఖీ చేస్తున్న ఏడీఏ రాజనరేందర్

తాండూర్, మార్చి 7 : రైతులు ఎరువులు కొనుగోలు చేసిన సమయంలో విధిగా బిల్లులు ఇవ్వాలని బెల్లంపల్లి ఏడీఏ రాజనరేందర్ ఫర్టిలైజర్ దుకాణాల యజమానులను ఆదేశించారు. తాండూర్, రేచిని, ఆచ్చలాపూర్ గ్రామాల్లోని ఫర్టిలైజర్ దుకాణాలను శుక్రవారం స్థానిక మండల వ్యవసాయాధికారి కే సుష్మతో కలిసి తనిఖీ చేశారు. దుకాణాల్లో స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్కులను పరిశీలించారు. దుకాణాల ఎదుట ధరల పట్టిక ఏర్పాటు చేయాలని దుకాణాల నిర్వాహకులకు సూచించారు.

జైపూర్ మండలంలో డీఈవో తనిఖీ



కుందారం పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో యాదయ్య

జైపూర్, మార్చి 7 : జైపూర్ మండలం కుందారం, షెట్‌పల్లి జడ్పీ ఉన్నత పాఠశాలతో పాటు, టేకుమట్లలోని యూపీఎస్‌ను శుక్రవారం మంచిర్యాల డీఈవో యాదయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని పదోతరగతి విద్యార్థులతో మాట్లాడారు. పది పరీక్షలు సమీపిస్తుండంతో విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ఆయా పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. డీఈవో వెంట ఇన్‌చార్జి ఎంఈవో శ్రీనివాస్‌తో పాటు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఇందారం ఓపెన్‌కాస్టు వద్ద విద్యార్థులతో అధికారులు, ఉపాధ్యాయులు

ఇందారం ఓసీపీ సందర్శన

జైపూర్, మార్చి 7 : మండలంలోని ఇందారం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు శుక్రవారం ఇందారం ఓపెన్‌కాస్టు గనిని సందర్శించారు. మీటర్ల లోతు నుంచి బొగ్గు తవ్వి, తీసే విధానాన్ని గని మేనేజర్ రవికుమార్ వివరించారు. బొగ్గుకు చాలా ప్రాముఖ్యత ఉందని, ఇక్కడి నుంచి దేశంలోని వివిధ ప్రాంతాలకు సరఫరా అవుతుందని తెలిపారు. మూడు షిప్టుల విధానం ద్వారా కార్మికులు, ఉద్యోగులు పనిచేస్తూ ఉత్పత్తి చేస్తారని పేర్కొన్నారు. కార్మికుల రక్షణకోసం కంపెనీ అనేక రక్షణ చర్యలు చేపడుతున్నదని తెలిపారు. భవిష్యత్‌లో విద్యార్థులు కూడా గనుల్లో పనిచేసేందుకు ముందుకురావాలని సూచించారు. ఓపెన్‌కాస్టు వ్యూ పాయింట్ నుంచి తవ్వకాలను చూపించారు. ఉపాధ్యాయులు రమాదేవి, జీ సంధ్యారాణి, పీ మంజుల, ఎన్ పద్మ, కే రమేశ్, గోపగాని రవీందర్ పాల్గొన్నారు.

విద్యా నైపుణ్యాలు పెంపొందించాలి

కౌటాల, మార్చి 7 : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంపొందించాలని ఎంతో గావుడే హన్మంతు పేర్కొన్నారు. మండలంలోని కౌటాల, గుడ్లబోరి, వైగాం, గుండాయిపేట, సైదాపూర్ పాఠశాలలను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలను పరిశీలించి, తగు సూచనలు చేశారు. గుండాయిపేట కు చెందిన దివ్యాంగ విద్యార్థిని జాడి సవితను ఇంగ్లిష్ హ్యా ండ్ రైటింగ్ బాగుందని అభినందించారు. హెచ్ఎంలు, ఉపాధ్యాయులున్నారు.

ఉచిత టైలరింగ్ శిక్షణ

మంచిర్యాల (ఏసీసీ), మార్చి 7 : గౌతం రాజేశ్వరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ, మైనార్టీల మహిళలకు ఉచితంగా టైలరింగ్ శిక్షణ ఇవ్వనున్నట్లు డైరెక్టర్ సరిత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు 15వ తేదీలోగా నగరంలోని సున్నంబట్టివాడ, ఓవర్ బ్రిడ్జి పక్కన కైలసగిరి కాలనీలో దీప్తి బొటిక్ సెంటర్, 99895 27152 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

సమ్మక్క-సారక్క గద్దె దగ్ధం

చింతలమానేపల్లి, మార్చి 7 : మండలంలోని డబ్బా జీపీ పరిధిలోని ఎక్స్ రోడ్ వద్ద గల సమ్మక్క సారలమ్మ గద్దెలకు శుక్రవారం నిప్పంటుకొని దగ్ధమైంది. కాగా, గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించి ఉంటారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఎస్ఐ ఇస్లావత్ నరేశ్‌కు సమాచారం అందించగా, సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

బెల్లంపల్లివాసికి డాక్టరేట్

బెల్లంపల్లి, మార్చి 7 : బెల్లంపల్లి మండలంలోని పెర్కపల్లి గ్రామానికి చెందిన సింగతి ఉపేందర్ ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ దక్కింది. స్వాతంత్ర్యానికి ముందు ఇంగ్లిష్‌లో రాసిన భారతీయ నాటకాలపై పరిశోధన చేసినందుకు గానూ ఈ నెల 1న ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. యూనివర్సిటీ ఇంగ్లిష్ ప్రొఫెసర్ కేఎం ప్రవీణ పర్యవేక్షణలో ఎర్లీ ఇండియన్ డ్రామా ఇన్ ఇంగ్లిష్: ఏ స్టడీ ఆఫ్ సెలెక్టెడ్ ప్లేస్ ఆఫ్ ప్రీ ఇండిపెండెన్స్ ఎరా' అనే అంశంపై పరిశోధన జరిపి, థీసిస్‌ను రాసి సమర్పించారు.

తాగునీటి సమస్యపై దృష్టిపెట్టాలి

వేమనపల్లి, మార్చి 7 : వేసవి నేపథ్యంలో గ్రామాల్లో నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో శ్రీనివాస్ పేర్కొన్నారు. వేమనపల్లి ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ రత్న ప్రవీణ్‌కుమార్, ఏఈ సాయికృష్ణతో కలిసి పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో నీటి సమస్య తలెత్తకుండా ప్రణాళికలు రూపొందించాలన్నారు. చలివేంద్రాల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. ఇంటి పన్నులు వంద శాతం వసూలు చేయాలని, పారిశుధ్య పనులను చేపట్టాలని సూచించారు.

మాట్లాడుతున్న అధికారులు

సమస్యలు పరిష్కరించాలి

కౌటాల : వినతి పత్రం ఇస్తున్న పంచాయతీ కార్మికులు

కౌటాల, మార్చి 7 : తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని మండలంలోని పంచాయతీ కార్మికులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో సబ్ ఆర్డినేటర్‌కు వినతి పత్రం అందచేశారు. ప్రభుత్వ ఉద్యోగుల వలే వేతనాలు చెల్లించాలని, ఎస్‌టీవోలో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ఫ్రీజింగ్ బిల్లులు విడుదల చేసి, ఎండల తీవ్రత పెరిగినందున ఒక్క పూట పని కల్పించాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికుల సంఘం నాయకులు మోరేశ్వర్, నగేశ్, బనిత్, మండలంలోని అన్ని పంచాయతీల కార్మికులు పాల్గొన్నారు.

దండేపల్లిలో..

దండేపల్లి, మార్చి7 : జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జీపీ ఎంప్లాయీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఎంపీడీవో ప్రసాద్‌కు వినతిపత్రం అందించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ మాట్లాడారు. జీపీ కార్మికుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

మెప్మా ఆధ్వర్యంలో ఆటల పోటీలు

మందమర్రి, మార్చి 7 : మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మందమర్రి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మెప్మా ఆధ్వర్యంలో శుక్రవారం మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. మహిళా సంఘాల సభ్యులతో పాటు, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు. వీల్‌చైర్, టగ్ ఆఫ్ వార్, చెరువు గట్టు, బాల్ ఇన్ బాస్కెట్, బాంబ్‌బ్లాస్ట్ తదితర పోటీలు నిర్వహించారు. విజేతలకు మహిళా దినోత్సవ వేడుకల్లో బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలపారు.

పరీక్షా కేంద్రాల తనిఖీ

చెన్నూర్, మార్చి 7 : చెన్నూర్‌లో ఇంటర్ పరీక్షా కేంద్రాలను ప్రత్యేక స్క్వాడ్ బృందం సభ్యులు శుక్రవారం తనిఖీ చేశారు. పట్టణంలోని రెండు పరీక్షా కేంద్రాల్లో ఫస్టియర్ ఇంగ్లిషు పరీక్షలు జరిగాయి. జిల్లాకు చెందిన ప్రత్యేక స్క్వాడ్ రజిత ఆధ్వర్యంలోని సభ్యులు తనిఖీ చేశారు. మాస్ కాపీయింగ్ జరుగకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని కేంద్రాల డీవోలకు సూచించారు.

బుగ్గగూడ అడవిలో మంటలు

మంటలు ఆర్పుతున్న డిప్యూటీ రేంజర్ ప్రవీణ్ నాయక్

కాసిపేట, మార్చి 7 : కాసిపేట మండలం ధర్మారావుపేట ఫారెస్ట్ సెక్షన్‌లోని బుగ్గగూడ బీట్ అడవిలో మంటలు అంటుకున్నాయి. డిప్యూటీ రేంజర్ ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో ఫారెస్ట్ అధికారులు మంటలు ఆర్పివేశారు. మూడు రోజులుగా తీవ్రంగా శ్రమించి మంటలు ఆర్పివేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌బీవోలు యుగేంధర్, కుమారస్వామి, శ్రీధర్, వాచర్లు రాము, లక్ష్మణ్, పోశం పాల్గొన్నారు.

మక్కలు దొంగిలించిన ఇద్దరి అరెస్ట్

స్వాధీనం చేసుకున్న ఆటో

వేమనపల్లి, మార్చి 7 : కల్లంలో ఆరబెట్టిన మక్కలు దొంగలించిన జైపూర్ మండలం ఇందారం గ్రామానికి చెందిన రేగుంట వంశీ, మంతెన శ్యామలను అరెస్టు చేసినట్లు నీల్వాయి ఎస్ఐ శ్యామ్‌పటేల్ తెలిపారు. వేమనపల్లి మండలం మంగెనపల్లి గ్రామానికి చెందిన రైతు ఆత్రం వెంకటస్వామి మక్కలను కల్లంలో ఆరబెట్టారు. గురువారం మక్కలను సంచుల్లో నింపుకొని ఆటోలో తరలిస్తున్నారు. గమనించిన రైతు వెంకటస్వామి వారిని వెంబడించగా ఆటోను వదిలి, ఇద్దరు పారిపోయారు. వెంకటస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టి వంశీ, శ్యామలను శుక్రవారం అరెస్టు చేసినట్లు తెలిపారు. ఆటోను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

మంచిర్యాల అర్బన్, మార్చి 7 : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రాజీవ్‌నగర్ హైవే వద్ద అదే ఏరియాకు చెందిన చిట్యాల నరసమ్మ (59) గుర్తు తెలియని వాహనం ఢీకొని మృతిచెందినట్లు పట్టణ ఎస్ఐ కిరణ్‌కుమార్ శుక్రవారం తెలిపారు. నరసమ్మ కూలీ పనిచేస్తూ బతుకుతున్నది. రోజులాగానే శుక్రవారం ఉదయం రాజీవ్‌నగర్ హైవే మీదుగా వెళ్తుండగా, అమరావతి ఫ్లై ఓవర్ నేషనల్ డివైడర్ వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. తీవ్రగాయాలై, అక్కడికక్కడే మృతి చెందింది. నరసమ్మ మనుమడు మంతెన సాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఇసుక డంపుల సీజ్

గొల్లగూడ వద్ద స్వాధీనం చేసుకున్న ఇసుక కుప్పలు

రెబ్బెన, మార్చి 7 : రెబ్బెన మండలం గొల్లగూడ రైల్వే ట్రాక్ వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన 20 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుకను శుక్రవారం సీజ్ చేసినట్లు రెబ్బెన ఆర్ఐ ప్రేంకుమార్ తెలిపారు. పక్కా సమాచారం, తహసీల్దార్ రామ్మోహన్‌రావు ఆదేశాల మేరకు అక్కడికి వెళ్లి చూడగా, అక్రమంగా నిల్వచేసిన